జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | ఆదివారం 1 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 109 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- కొత్త అలైన్మెంట్ తో వేలాది కుటుంబాలు నిద్రలేని రాత్రులు
- బిల్డర్ కోసం వేల కుటుంబాలను ఇబ్బంది పెట్టడం సరికాదు
- మాజీ మంత్రి హరీష్ రావు
- కోకాపేట హెచ్ఎండీఏ రోడ్డు కొత్త మార్కింగ్ పై స్థానికుల ఆందోళన
- కోకపేట సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్ వద్ద పరిశీలన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శ్రవణ్,బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కోకాపేటలో హెచ్ఎండీఏ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన కొత్త మార్కింగ్ పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శ్రవణ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నార్సింగి సర్కిల్ పరిధిలోని కోకాపేట సెవెన్ హిల్స్ అపార్ట్ మెంట్ వద్ద పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.మార్కింగ్ తో ప్రభావితమయ్యే కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 100 అడుగుల రోడ్డు కోసం మార్కింగ్ ఇచ్చారని, 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక హనుమాన్ ఆలయాన్ని కాపాడటంతో పాటు అపార్ట్ మెంట్లు, ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్క నుంచి అలైన్ మెంట్ మార్చి గెజిట్ విడుదల చేశామని తెలిపారు.ప్రస్తుతం ఒక్క బిల్డర్ ప్రయోజనాల కోసం పాత అలైన్ మెంట్ ను మార్చి కొత్త గెజిట్ తీసుకొచ్చారని ఆరోపించారు. దీంతో వేలాది కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయి

కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలోకి వ్యవసాయం

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.. కర్షకులతో కలసి ఎండిన పంట పొలాల పరిశీలన
- కరువు మండలాలపై దృష్టి సారించిన కిషన్ రెడ్డి.. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు నీరు లేక రైతుల కన్నీరు.. తరచూ విద్యుత్ కోతలతో మరమ్మతులకు మోటార్లు
- పంటలు ఎండుతున్న రైతులకు భరోసా ఇవ్వని ఎమ్మెల్యే.. సమస్యలను ఏకరువు పెట్టిన పలువురు అన్నదాతలు

యాచారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): కరువు మండలాలపై బిఆర్ఎస్ నేతలు మరింత దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయి పర్యటనలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై ఉద్యమాన్ని విస్తృతం చేసింది. కాంగ్రెస్ పాలన వైఫల్యంతో అన్నదాతల వ్యవసాయం మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి చెప్పారు. శనివారం మల్కీజుగుడలో కరువుతో ఎండిన పంటలను రైతుల కడగండ్లను మంచిరెడ్డి కిషన్ రెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటలకు సాగునీరు అందక ఓవైపు చేతికి అందిన పంటలు ఎండిపోవడంతోపాటు తరచూ విద్యుత్ కోతులతో మోటార్లు మరమ్మతులకు లోనవుతున్నాయని రైతులు ఏకరువు పెట్టారు.

సీడబ్ల్యూఎం మేనేజ్‌మెంట్‌లో ఘనంగా 31వ స్నాతకోత్సవం

249 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం - ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, నగదు పురస్కారాలు

కొంపల్లి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) సికింద్రాబాద్‌లోని శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎస్ ఎస్ ఐ ఎం)లో 31వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2024--26 బ్యాచ్‌కు చెందిన మొత్తం 249 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేశారు. విద్యార్థుల విద్యా ప్రస్థానంలో ఈ స్నాతకోత్సవం ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సీడ్‌వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. వెంకట్రామ్ వసంతవాడ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ విద్యా విజయాలను వృత్తి జీవితంలోనూ కొనసాగిస్తూ, సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), డేటా ఆధారిత నిర్ణయాలు, నిరంతర అభ్యాసం, నైతిక నాయకత్వం వంటి అంశాలు నేటి ఉద్యోగ ప్రపంచంలో కీలకంగా మారాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మురుగునీటి డైవర్షన్ పనులు పునఃప్రారంభం

పటేల్ కుంట చెరువులోకి ఇక మురుగునీరు చేరదు

ఉప్పల్,అక్టోబర్ 31 ప్రజాజ్యోతి చాలా రోజులుగా నిలిచి పోయిన పటేల్ కుంట చెరువులోకి వచ్చే మురుగునీటిని డైవర్షన్ పైపులైన్ ద్వారా చెరువు బయటకు మళ్లించే పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పునఃప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజ్ డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ డైవర్షన్ పనులు పూర్తయితే చెరువు లోకి మురుగునీరు చేరకుండా నివారించవచ్చని, కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న 2.5 ఎం ఎల్ డి

మహానేతల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహానేతలను స్మరించుకోవాల్సిన రోజు అక్టోబర్ 31 అని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం గాంధీభవన్‌లో వారి చిత్రపటాలకు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో కలిసి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

మహానేతల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహానేతలను స్మరించుకోవాల్సిన రోజు అక్టోబర్ 31 అని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం గాంధీభవన్‌లో వారి చిత్రపటాలకు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో కలిసి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాదులు వేశారని, ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానం విలీనంలో ఆయన కృషి మరువలేనిదన్నారు.

అలాగే ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని, 'గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు పాటుపడ్డారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా పేదలకు ఆర్థిక అవకాశాలు కల్పించడంతోపాటు హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. మహానేతల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, అయితే వారిని స్మరించుకునే విషయంలోనూ బీజేపీ రాజకీయాలు చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మురుగునీటి డైవర్షన్ పనులు పునఃప్రారంభం

పటేల్ కుంట చెరువులోకి ఇక మురుగునీరు చేరదు

ఉప్పల్,అక్టోబర్ 31 ప్రజాజ్యోతి చాలా రోజులుగా నిలిచి పోయిన పటేల్ కుంట చెరువులోకి వచ్చే మురుగునీటిని డైవర్షన్ పైపులైన్ ద్వారా చెరువు బయటకు మళ్లించే పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పునఃప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజ్ డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ డైవర్షన్ పనులు పూర్తయితే చెరువు లోకి మురుగునీరు చేరకుండా నివారించవచ్చని, కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న 2.5 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన ఎస్ టి పి కి అదనంగా మరో 5 ఎమ్మెల్యే సామర్థ్యంతో నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని, తద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే చెరువులోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. త్వరలోనే చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించి, హెచ్ఎంటీ నగర్ చెరువు తరహాలో పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డీఈ సాయి సుధాకర్, ఏఈ రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ సమగ్రత, జాతీయ ఐక్యతా భావాలను సమాజానికి చాటిచెప్పాలి

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయకుమార్

ఉప్పల్,అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సోదరభావం, సమానత్వం వంటి విలువలను అలవరచు కొని వాటిని సమాజానికి చాటిచెప్పాలని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయకుమార్ పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత దేశాభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31న ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆర్ట్స్ విభాగం, పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి విజయ్ కుమార్ సమన్వయం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ సమగ్రతను కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యానంతరం దేశ ఐక్యత కోసం చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో ఉన్న 562 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, ప్రాంతీయ భిన్నత్వాలు కలిగిన ప్రజలను ఒకే జాతీయ భావనతో ఏకతాటిపైకి తీసుకురావడంలో పటేల్ చూపిన దూరదృష్టి, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ ప్రత్యేకంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి సంబంధించిన చారిత్రక పరిణామాలను వివరిస్తూ, అప్పటి నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా కొనసాగాలనే ప్రయత్నాలు జరిగిన నేపథ్యంలో, 1948 సెప్టెంబర్‌లో భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని వివరించారు. ఈ చారిత్రక పరిణామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర దేశ సమగ్రత దిశగా ఒక కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఆయన కృషి వల్ల భారతదేశ రాజకీయ పటంలో ఐక్యతకు బలమైన పునాది ఏర్పడిందని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలవడానికి భిన్నత్వంలో ఏకత్వం అనే భావన ఎంతో దోహదపడిందని, ఈ విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కుల, మత, భాష, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 31 భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కూడా కావడంతో ఆమె దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ చరిత్రలో ఆమె పోషించిన పాత్రను గుర్తుచేసుకుంటూ, జాతీయ నాయకుల జీవితాలు, త్యాగాలు, సేవల నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి విజయ్ కుమార్ మాట్లాడుతూ, భారతదేశ బలం దాని భౌగోళిక విస్తీర్ణంలో మాత్రమే కాకుండా ప్రజల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర విశ్వాసం, సౌభ్రాతృత్వంలో ఉందని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నో దేశాలు ఏర్పడి, కాలక్రమంలోవిచ్ఛిన్నమైనప్పటికీ, భారతదేశం తన సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా కొనసాగడం విశేషమని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఏకీకరణ కోసం చేసిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.విద్యార్థులు జాతీయ నాయకుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడంతో పాటు రాజ్యాంగంలోని ప్రాథమిక విలువలు, ప్రాథమిక హక్కులు, విధులు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అర్థం చేసుకోవాలని సూచించారు. సమాజంలో మత సామరస్యం, సామాజిక న్యాయం, పరస్పర గౌరవం, సహనం పెంపొందించడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ యమున, డాక్టర్ గీత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సాగర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అంజయ్య, స్రవంతి, ఆశ్రమంతి, అనూష తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు. దేశ సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

అయోడిన్ వినియోగంపై 13 లక్షల మంది మహిళలకు అవగాహన

హైదరాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : మహిళలు, యువతుల్లో అయోడిన్ వినియోగంపై అవగాహన పెంచేందుకు ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రామ్(ఏఎస్ఐపీ) రెండేళ్లపాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 32 జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐటీసీ ఫుడ్స్ బిజినెస్ యూనిట్ సీఈఓ అనుజ్ రుస్తగి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ శంతను, పబ్లిక్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ నిపుణుడు డాక్టర్ రంజన్ శంకర్ లతోకలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 13 లక్షలకు పైగా మందికి చేరువయ్యారని తెలిపారు. తుది అధ్యయనంలో మొత్తం అవగాహన స్కోరు 37 శాతం పాయింట్లు, అయోడిన్‌పై ప్రాథమిక అవగాహన 26 శాతం పాయింట్లు పెరిగినట్లు వెల్లడైనట్లు చెప్పారు. అయోడిన్ సభలు, వీధి నాటకాలు, పాఠశాల కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

బీజేపీ లేబర్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏవీఎస్ఎస్ శాస్త్రి.. జిల్లా కో-కన్వీనర్‌గా బొంత శ్రీకాంత్ నియామకం

ఎల్బీనగర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుల సూచనల మేరకు బొంత శ్రీకాంత్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కార్మిక విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా నియమించారు. అలాగే ఏవీఎస్ఎస్ శాస్త్రిని లేబర్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించినట్లు అందె శ్రీనివాస్ వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ అందించిన సేవలను గుర్తించి ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన నాయకులు కార్మికుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ ఇన్‌చార్జి పాలకుర్తి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన కాలనీ వాసులు

సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతా -- ముద్దం నర్సింహా యాదవ్

బోయిన్‌పల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని స్వర్ణధామ నగర్, నాగిరెడ్డి కాలనీలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను కాలనీ వాసులు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.స్వర్ణధామ నగర్‌లోని జ్ఞాన మందిరం సమీపంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ఖాళీ ప్లాట్లలో చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ఆయనకు వివరించారు. అదేవిధంగా నాగిరెడ్డి కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడం, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు విన్నవించారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహా యాదవ్ స్పందిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుష్పలత, శ్రీరాములు, సందీప్, రాంబాబు, రోహిత్, నీతా, పద్మ, అనిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బయ్యని శ్రీనివాస్ గౌడ్

చేవెళ్లలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించాలని చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బయ్యని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల పట్టణంలో ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని అన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు రవీందర్ రెడ్డి, ఖాన్ పాషా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజీమ్, మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి మాణిక్యం, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గనీ, నాయకులు ఖదీర్, నజీమ్, సాయి వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు

ఉప్పల్, అక్టోబర్,31 (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ , జలీల్ పాషా ఉప్పల్ హబ్సిగూడ ,రామంతాపూర్, వెంకటరెడ్డి నగర్, హెచ్ఎంటి, మల్లాపూర్, శక్తి సాయి నగర్, చిలకనగర్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ అకిటి ఆగం రెడ్డి, నల్లవెల్లి మహేంద్ర ముదిరాజ్,కంది శ్రావణ్ రెడ్డి, నామ్ రాజిరెడ్డి, జమీల బేగం, మహేష్ యాదవ్, ఎస్ వి కిట్టు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి , లింగంపల్లి రామకృష్ణ, ఎండి రఫీక్,గణేష్ నాయక్, అశ్వద్ధామ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, రాజేష్ ముదిరాజ్,బాలరాజు గౌడ్ తుమ్మల దేవి రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఖాజా భాయ్, ప్యాట మురళి ముదిరాజ్,బొక్క సురేష్ బొట్టు రాజేష్, గంగపుత్ర భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి అలుగుల అనీల్ , సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గొరిగే మహేష్, కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, శ్రీహరి,పూజారి హనుమంతు, మాశెట్టి రాఘవేంద్ర, సుమన్

కృష్ణారెడ్డి,కుమార్,జనగాం రామకృష్ణ,సుధాకర్, తుమ్మల రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,అన్వార్ పాషా, ఆఫ్జల్ భాయ్, సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్, సత్యనారాయణ, తోకటరాజు, బజార్ నవీన్ గౌడ్, మోహన్ నాయక్, నాగూర్ భాష, మూలాన, బాలరాజ్ రాజన్న రాజి రెడ్డి, నాగేశ్వర్ రావు, గరిక సుధాకర్,ముత్యాల జంగయ్య ,చింటూ, అరుణ్ సాయి,సంధ్యా రాణి, అంబిక,,సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్,కా ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ ,సాయికుమార్ ,బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, ముక్తార్ సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, కిరణ్ ,శంకర్ , శ్రీరాములు, సందీప్ భూషత్,తూర్పాటి జంగయ్య ,జగదీష్, రాము గౌడ్ ,పల్లె రమేష్, శేఖర్ పిట్టల సాయిలు , సోను గౌడ్, నవాబ్, బాబు, ఫహీమ్,సురేందర్, ఈశ్వరి,గీత ,విజయ ,శోభ, సమత,జంగయ్య,డివిజన్ యూత్, కాంగ్రెస్ ,చీూఖ×,మహిళా కాంగ్రెస్ ,ఎస్ .సి .సెల్ ,బి.సి.సెల్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.సైబరాబాద్ అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, ఐపీఎస్,పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, ఐపీఎస్,మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్య పోరాటంలో,దేశ సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. దేశంలోని 562 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని,తద్వారా ఐక్యమైన,బలమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదర్శ నాయకత్వం, అంకితభావం,జాతీయ ఐక్యత మరియు సమగ్రత పట్ల ఆయన చూపిన నిబద్ధత

తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని జాయింట్ సీపీ తెలిపారు.పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల నిర్వహణలో ఐక్యత, సమగ్రత,దేశ సేవ అనే విలువలకు కట్టుబడి పనిచేయాలని,జాతీయ సమైక్యత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సూపరింటెండెంట్లు, మల్లికార్జున్, యజ్దానీ, హనుమా,రమాదేవి, సూపరింటెండెంట్లు, ఎస్టేట్ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్,అడ్మిన్ ఆర్ఐ రామారావు,వెల్ఫేర్ ఆర్ఐ నాగరాజుతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పడకల్ లో ఎయిర్టెల్ టవర్ పై గ్రామస్తుల ఆందోళన

ఇండ్ల మధ్యలో సెల్ టవర్..ప్రమాదంలో 50 కుటుంబాలు

ఎయిర్టెల్ టవర్ రద్దు చేయాలని కలెక్టర్ కు,ఎస్ఐ కి వినతి

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పడకల్ గ్రామంలోని శివాలయం కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్మిస్తున్న ఎయిర్టెల్ సిగ్నల్ టవర్ ను రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీపీఓకి,శనివారం తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పడకల్ సిపిఎం గ్రామ కార్యదర్శి జే.పెంటయ్య మాట్లాడుతూ...గత నెల రోజుల క్రితం ఇండ్ల మధ్యలో పెద్ద లోతైన గుంత తీసి టవర్ నిర్మాణానికి ప్రయత్నించగా,టవర్ వల్ల ఎఫెక్ట్ ఉంటుందని గ్రామస్తులు భయభ్రాంతులకు గురై కంపెనీ వారిని అడ్డుకున్నారని అన్నారు.గత ఐదు రోజుల క్రితం పోలీస్ ప్రొటెక్షన్ తో ఎయిర్టెల్ కంపెనీ వారు మళ్లీ నిర్మాణం మొదలుపెట్టారని ఆరోపించారు.సిగ్నల్ రేడియేషన్ తో బ్రెయిన్ క్యాన్సర్,గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని,టవర్ నుండి వచ్చే శబ్దంతో నిద్రాభంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడ 50 కుటుంబాలు నివసిస్తున్నాయని,ఇండ్ల మధ్యలో టవర్ నిర్మించడం ప్రమాదకరమని అన్నారు.గ్రామ సర్పంచ్ కి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని టవర్ నిర్మాణాన్ని రద్దు చేయాలని,లేదా జనావాసాలకు 100 మీటర్ల దూరంలో నిర్మించాలని కోరారు.అందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బట్టు పర్వతాలు,కుమారు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో చిన్నారి ప్రతిభ

చేవెళ్ల ఆదర్శ పాఠశాల విద్యార్థిని లక్ష్మి తేజకు 'ఎర్త్ లీడర్' అవార్డు

చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ తనదైన ముద్ర వేస్తున్న చేవెళ్ల ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని గడ్డమీద లక్ష్మి తేజకు అరుదైన గుర్తింపు లభించింది. పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేసినందుకు ఆమెకు ప్రతిష్టాత్మక 'ఎర్త్ లీడర్' అవార్డు దక్కింది. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో కర్తాల్ మండల్ అన్మాస్‌పల్లిలోని ది ఎర్త్ సెంటర్‌లో నిర్వహించిన యేల్ప్ 2025-26 వార్షిక పురస్కారాల ప్రదానోత్సవంలో లక్ష్మి తేజ ఈ అవార్డును అందుకుంది. పాఠశాల నుంచి చేవెళ్ల పట్టణం వరకు పర్యావరణ పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం స్వామి శితికంఠానంద, సిజిఆర్ అధ్యక్షురాలు కె. లీలా లక్ష్మారెడ్డి, మాజీ సమాచార కమిషనర్ ఆర్. దిలీప్ రెడ్డి, ఎన్ఎస్ఈ సీనియర్ మేనేజర్ కౌశల్ కిషోర్ కుమార్, నాబార్డ్ జనరల్ మేనేజర్ ఆర్. గణపతి, సిజిఆర్ సీఈవో జి. నారాయణరావు తదితర ప్రముఖుల చేతుల మీదుగా లక్ష్మి తేజ అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా సిజిఆర్ వ్యవస్థాపకులు కె. లక్ష్మారెడ్డి, మాజీ డీజీపీ ఆంజనేయరెడ్డి తదితరులు విద్యార్థినిని అభినందించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ అజ్రాన, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం ఇన్‌చార్జి రజనీకాంత్, విద్యార్థిని తండ్రి జి. నరేందర్ తదితరులు పాల్గొన్నారు

పటేల్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి

వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ఘన నివాళులు

బోయిన్ పల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం జీవితాంతం కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని బీజేపీ నాయకులు కొనియాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డు-2 పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్‌లో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలోని సంస్థానాలను ఏకం చేసి అఖండ భారత నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఎన్. శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు మందుల శ్రావణ్, ఏసూరి శ్రీశైలం, బీజేపీ సీనియర్ నాయకులు అశోక్, రామాంజనేయులు, రాము, భీమ్ రావు, వార్డు ప్రధాన కార్యదర్శి సతీష్, పరశురామ్ యాదవ్, వర్ష, కిషోర్, కిట్టు, చిట్టిబాబు, జగన్, జై యాదవ్, బబ్లు, శివ, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి జాతీయ ఐక్యత అవార్డులు-26 ప్రదానం

హైదరాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మడిగాల విజయభాస్కర్ రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, సయ్యద్ అబ్దుల్ ముతకబీర్‌లకు జాతీయ ఐక్యత అవార్డు-2026 ప్రదానం చేశారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత వహించగా, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, న్యాయవాది మహమ్మద్ అక్తర్ షరీఫ్, కుంబర్తి రవీంద్ర, మీగడ సప్న రాజేష్, హలో ఈసిస్ ధీచ్, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,,అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): హబ్సిగూడ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం లేబర్ అడ్డ వద్ద ఏర్పాటు చేసిన హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు చేసుకోవడానికి వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించుకోవడానికి ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై వాక్ ఫర్ గ్రాడ్యుయేట్స్

ఎల్బీనగర్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి బైరామల్‌గూడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ 'వాక్ ఫర్ గ్రాడ్యుయేట్స్' ర్యాలీ నిర్వహించారు. ఇంద్రప్రస్థ కాలనీ ఫేజ్-2 నుంచి ప్రారంభమైన ర్యాలీ హస్తినాపురం, షిరిడీ సాయినగర్, పద్మావతినగర్, వెంకటేశ్వరనగర్ మీదుగా సాగింది. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, మోటే ప్రేమ్‌జీ, బొగ్గుల మాధవరెడ్డి, సుంకరి ప్రభాకర్‌రెడ్డి, ఎరుకల మల్లేష్‌గౌడ్, గౌని వెంకటేష్‌గౌడ్, కంది శ్రీనివాస్‌రెడ్డి, వెంకటాచారి, నరసింహగౌడ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏ.ఎస్. రావు సేవలు చిరస్మరణీయం

డాక్టర్ ఏఎస్ రావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): డాక్టర్ ఏ.ఎస్. రావు గారి వర్ధంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శనివారం ఉదయం డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ ఏ.ఎస్. రావు గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి మహనీయుడి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, డాక్టర్ ఏ.ఎస్. రావు సమాజానికి అందించిన సేవలు, ప్రజల సంక్షేమం పట్ల చూపిన నిబద్ధత, అభివృద్ధి కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఒక మహనీయుడిగా, ప్రజాసేవకుడిగా ఆయన సమాజంపై చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయనఆశయాలు ఆలోచనలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి మాత్రమే కాకుండా భావితరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల అభ్యున్నతి, సమాజ పురోగతి కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. డాక్టర్ ఏ.ఎస్. రావు పేరు మీద ఏర్పడిన ఈ ప్రాంతం ఆయన సేవలను నిరంతరం గుర్తుచేస్తూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాచారంలో ఎంఎల్‌సీ ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): నాచారం డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు కోసం వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో కీలకమని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ముందస్తుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మెడల మల్లికార్జున్ గౌడ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులు పాల్గొన్నారు.

చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,అక్టోబర్31, (ప్రజాజ్యోతి): కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఏఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 54 మందికి కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గన్‌రాక్ క్యాథలిక్ స్మశానవాటిక అభివృద్ధికి చర్యలు-- ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ

బోర్‌వెల్, విద్యుత్ సౌకర్యాలతో పాటు ఆల్టర్, షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు

బోయిన్ పల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): గన్‌రాక్ క్యాథలిక్ స్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. గన్‌రాక్‌లోని క్యాథలిక్ స్మశానవాటికను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్మశానవాటికలో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోర్‌వెల్ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పనతో పాటు నూతన ఆల్టర్ మరియు షెడ్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైన నిధుల సమీకరణతో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్మశానవాటిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన

బోయిన్ పల్లి, అక్టోబర్ 31.(ప్రజా జ్యోతి): హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ 5వ వార్డు పరిధిలోని పి ఉ టి కాలనీలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ, సీనియర్ నాయకుడు రావుల సతీష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభద్రులకు ఆన్‌లైన్ ఓటరు నమోదు విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం..

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం బస్ డిపో వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఎంప్లాయీస్ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ మాట్లాడుతూ... కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తోందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక అధ్యక్ష కార్యదర్శులు జిల్లా జంగయ్య, చెరుకూరి పరమేష్, రమేష్, శేఖర్, జవహర్, జంగయ్య తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బియ్యం ధరలపై సర్దార్ కీలక నిర్ణయం

నిర్ణయించిన గరిష్ట ధరలకే బియ్యం విక్రయించాలి

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.!

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల బియ్యం విక్రయ ధరలపై కమిషనర్ గారితో జిల్లా మరియు రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి తెలిపారు. రాష్ట్ర సర్కార్ నిర్ణయించిన గరిష్ట విక్రయ ధరలు ఇలా ఉన్నాయి, తెలంగాణ ధూ్ర బియ్యం -- కిలో రూ. 66, తెలంగాణ సోనా బియ్యం -- కిలో రూ. 74, తెలంగాణ శ్రీరామగోల్డ్ బియ్యం -- కిలో రూ. 79గా నిర్ణయించారు. రైస్ మిల్లర్లు, రైస్ ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు నిర్ణయించిన గరిష్ట విక్రయ ధరలకు మించకుండా బియ్యం విక్రయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వినియోగదారుల నుంచి నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తాన్ని వసూలు చేయరాదని స్పష్టం చేశారు. నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా సంబంధిత వ్యాపారులు నిర్ణయాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి కోరారు.

అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు

కావాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్

రసూల్‌పురలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్‌పై అవగాహన

బోయిన్ పల్లి, అక్టోబర్ 31.(ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రెండో వార్డు పరిధి రసూల్‌పురలో పలు బస్తీలకు చెందిన స్థానికులతో ఆయన సమావేశమై హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు నమోదులో చురుకుగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే శ్రీగణేష్

రసూల్‌పురలో ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం -- ఘన నివాళులు

బోయిన్ పల్లి, అక్టోబర్ 31.(ప్రజా జ్యోతి): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని రసూల్‌పురలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ధైర్యసాహసాలతో కూడిన ఆమె నాయకత్వం, ప్రజా సంక్షేమం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు, భారత చరిత్రలో ఆమె పోషించిన పాత్ర ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీకి ఘన నివాళులర్పించారు.

నోటి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం : డాక్టర్ సోనియా దత్తా

హైదరాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : దీపావళి పండుగ సమయంలో స్వీట్లు, స్నాక్స్ అధికంగా తీసుకోవడం వల్ల దంతక్షయం, చిగుళ్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని దంత నిపుణులు డాక్టర్ సోనియా దత్తా తెలిపారు. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, పళ్ల మధ్య శుభ్రం చేసుకోవడం, తీపి పదార్థాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. డాబర్ రెడ్ పేస్ట్‌లోని లవంగ నూనె, తామర బీజం(జాంతోక్సిలమ్), పుదీనా సత్వ వంటి ఆయుర్వేద పదార్థాలు నోటి పరిశుభ్రతకు తోడ్పడతాయని పేర్కొన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) ఆమోదం పొందిన డాబర్ రెడ్ పేస్ట్‌ను రోజువారీ దంత సంరక్షణలో ఉపయోగించవచ్చని సూచించారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం -- జంపన ప్రతాప్

న్యూ బోయినపల్లిలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

బోయిన్ పల్లి, అక్టోబర్ 31.(ప్రజా జ్యోతి) : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా న్యూ బోయినపల్లి పంప్‌హౌస్ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ధైర్యసాహసాలతో, సమయస్ఫూర్తితో దేశాన్ని పాలించి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. పేదల సంక్షేమం కోసం బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల కార్యక్రమం అమలు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అట్టడుగు, వెనుకబడిన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో 'గరీబీ హటావో' నినాదంతో పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా యాదవ్, ముకేశ్ యాదవ్, సురేష్, హరికృష్ణ, రాజు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ,

జా మరియు సయ్యద్ అబ్దుల్ ముతకబీర్ లకు జాతీయ ఐక్యత అవార్డ్ 2026 ప్రధానం

హైద్రాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) : జాతీయ ఐక్యత దినోత్సవం వివిధ భాషలు, మతాల మరియు సాంస్కృతులకు చెందిన ప్రజల మధ్య ఐక్యత, సమగ్రత ,శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన దినోత్సవం మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పే ఈ రోజున దేశ నిర్మాణంలో ఐక్యత ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన కొనియాడారు. ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డాక్టర్ లయన్ .కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యతను పెంపొందించడానికి అన్ని పాఠశాలలోని , కళాశాలలోని విద్యార్థులతో జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేయించాలని, దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోం మంత్రిగా ఆయన చూపిన ఆదర్శ నికి, ధైర్యసహసాలు నేటికీ స్ఫూర్తి ఇస్తాయని ఇది యువత అందరూ గ్రహించాలని సూచించారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత ఉపన్యాసం చేస్తూ లో స్వాతంత్రం తరువాత దాదాపు 560 పైగా చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసి దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని, మరణించిన 4 శతాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ కు భారతరత్న బిరుదు ప్రదానం చేసిందని , దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోం మంత్రిగా, బ్యారిస్టర్ గా ఆయన చూపిన ఆదర్శ దర్శనానికి ధైర్య సాహసాలు నేటికీ స్ఫూర్తిదాయమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ముగ్గురిని జాతీయ ఐక్యత అవార్డు 20 26 గ్రహీతలు భారత జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సంఘ సేవకులు మడిగాల విజయ్ భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు సంఘ సేవకులు శ్రీ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ మరియు ప్రముఖ విద్యావేత్త మరియు మౌంట్ మెర్సీ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అబ్దుల్ ముతకబీర్ లను డాక్టర్ బండ ప్రకాష్ ముఖ్య అతిథి డాక్టర్ బండ ప్రకాష్ శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి జాతీయ ఐక్యత అవార్డు 2026 ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది మరియు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కార్యదర్శి న్యాయవాది మహమ్మద్ అత్త షరీఫ్ , ఉపాధ్యక్షులు శ్రీ కుంబర్తి రవీంద్ర, కోఆర్డినేటర్లు శ్రీమతి మీగడ సప్న రాజేష్, శ్రీ హలో ఈసిస్ ధీచ్, జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మై భారత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రగతి మహావిద్యాలయలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్, వికసిత్ భారత్ యువ సంవాద్ నిర్వహణ

హైదరాబాద్, అక్టోబర్ 31, 2026: హైదరాబాద్‌లోని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ప్రగతి మహావిద్యాలయలో అక్టోబర్ 31, 2026న "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అంశంపై నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్, "నో యువర్ వోట్" అంశంపై వికసిత్ భారత్ యువ సంవాద్ కార్యక్రమాలు నిర్వహించారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని

రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించటంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రగతి మహావిద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి లత ప్రారంభోపన్యాసం చేస్తూ... దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేశారు.

మై భారత్ హైదరాబాద్ జిల్లా యువజన అధికారి (ఇన్‌చార్జ్) శ్రీ గంటా రాజేష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. దీనిద్వారా మై భారత్ ప్రత్యేకతను తెలియజేశారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ చర్చల ఉద్దేశాలను, ప్రాముఖ్యతను వివరించారు."నో యువర్ వోట్" అంశంపై యువ ఐకాన్ శ్రీ జి. కార్తీక్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల గురించిన అవగాహన, బాధ్యతాయుతమైన ఓటింగ్, ప్రజాస్వామ్య ప్రక్రియలో క్రియాశీలక భాగస్వామ్యాల ప్రాముఖ్యతను తెలిపారు."నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అంశంపై నిపుణులు ప్రసంగించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ, లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞను శ్రీ మనోజ్ ఖన్నా చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, పౌర బాధ్యతలను నిర్వర్తించాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులు, బాధ్యతలపై యువతకు అవగాహన కల్పించటం, డ్రగ్స్ రహిత జీవనశైలిని ప్రోత్సహించటం, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో క్రియాశీలకంగా పాల్గొనేలా యువతను ఉత్సాహపరచటమే ఈ కార్యక్రమ ఉద్దేశం.

సీడబ్ల్యూఎం మేనేజ్‌మెంట్‌లో ఘనంగా 31వ స్నాతకోత్సవం

249 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం -- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, నగదు పురస్కారాలు

కొంపల్లి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) సికింద్రాబాద్‌లోని శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎస్ ఎస్ ఐ ఎం)లో 31వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2024--26 బ్యాచ్‌కు చెందిన మొత్తం 249 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేశారు. విద్యార్థుల విద్యా ప్రస్థానంలో ఈ స్నాతకోత్సవం ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సీడ్‌వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. వెంకట్రామ్ వసంతవాడ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ విద్యా విజయాలను వృత్తి జీవితంలోనూ కొనసాగిస్తూ, సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), డేటా ఆధారిత నిర్ణయాలు, నిరంతర అభ్యాసం, నైతిక నాయకత్వం వంటి అంశాలు నేటి ఉద్యోగ ప్రపంచంలో కీలకంగా మారాయని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంతో పాటు, దాని ద్వారా లభించే అవకాశాలను విశ్లేషించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమర్థవంతమైన సంభాషణ, సమస్యల పరిష్కారం, బృందంగా పనిచేయడం వంటి నైపుణ్యాలు విజయానికి దోహదపడతాయని తెలిపారు.

వేతనం, హోదాతో పాటు నిజాయితీ, బాధ్యత, సామాజిక సేవను కూడా జీవిత లక్ష్యాలుగా పరిగణించాలని సూచించారు. యువ మేనేజ్‌మెంట్ నిపుణులు వినూత్న ఆలోచనలతో సంస్థల అభివృద్ధికి తోడ్పడుతూ, సమాజంలో సానుకూల మార్పులకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఆరతి సంపతి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలు, నైపుణ్యాలను వృత్తిపరమైన విజయాలుగా మలుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ స్నాతకోత్సవంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, నగదు పురస్కారాలు అందజేశారు. అధ్యక్ష బంగారు పతకాన్ని పీజీడీఎం విభాగంలో బసుపల్లి తరుణి రెడ్డి, పీజీడీఎం--బీఐఎఫ్ఎస్ విభాగంలో పెచెట్టి అమృత లక్ష్మి కృష్ణ ప్రియ, బిజినెస్ అనలిటిక్స్ విభాగంలో విస్లావత్ గౌతమి అందుకున్నారు. ఇతర విభాగాల్లోనూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పలు మెమోరియల్ గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్య ప్రతినిధులు, ఎస్ ఎస్ ఐ ఎం డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి. రమణరావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు విజయాలకు మార్గదర్శకంగా నిలిచే ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

తలకొండపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో సమానత్వాన్ని,ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. విద్యా అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల చైర్మన్ సరిత,ప్రిన్సిపల్ చరణ్ లు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని సూచించారు.విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.షణ్ముఖ రెడ్డి,ఎన్సిహెచ్ కృష్ణకాంత్, పరమేష్, సంతోష్, యాదయ్య, శ్రీనివాస్, సాయిరాం,పద్మ,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ జగన్ కుటుంబానికి అండగా ఉంటాం...

కాంగ్రెస్ నేత మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి భరోసా...

నోములలో జగన్ భౌతికకాయానికి నివాళి...

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి: ఆకస్మికంగా మృతిచెందిన నవతెలంగాణ మంచాల మండల రిపోర్టర్ పల్లాటి జగన్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి తెలిపారు. జగన్ మృతి విషయం తెలుసుకున్న వెంటనే నోముల గ్రామానికి వెళ్లిన ఆయన... శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. జగన్ భౌతికకాయంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. తక్షణ ఆర్థికసాయం కింద కొంత మొత్తాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో మాట్లాడి, కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. జగన్‌తో అనుబంధాన్ని గుర్తుచేసుకుని, విచారం వ్యక్తం చేశారు.

ఎంఎల్‌సీ ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక సమావేశం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించిన ఎంఎల్‌సీ ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సీ ఎన్నికల ఇంచార్జ్, నల్గొండ మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ, నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన కార్యాచరణపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమన్వయంతో పనిచేస్తూ, పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు.పార్టీశ్రేణులందరూ సమష్టిగా కృషి చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, డివిజన్ స్థాయి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట బస్తీ దవాఖానాలో వైద్యుల గైర్హాజరు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మిక తనిఖీ

ఉప్పల్,అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రగుంట బస్తీ దవాఖానాను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దవాఖానాలో వైద్యులు అందుబాటులో లేకపోవడాన్ని ఎమ్మెల్యే గమనించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ బస్తీ దవాఖానాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినప్పటికీ, వైద్యుల గైర్హాజరు కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్వో) డాక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. ఎర్రగుంట బస్తీ దవాఖానాలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ప్రజలకు అందుబాటు లో ఉండాల్సిన ప్రభుత్వ వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదని, ముఖ్యంగా పేద ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.

జగన్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు: ఎమ్మెల్యే

జగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి: జర్నలిస్ట్ జగన్ మృతి పట్ల ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. నవతెలంగాణ మంచాల మండల రిపోర్టర్ పల్లాటి జగన్ హఠామరణం పట్ల, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి తన వంతు సేవలందించిన జగన్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, భగవంతుడు వారికి ఆ శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. జగన్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు.

ఇందిరాగాంధీ త్యాగం దేశ చరిత్రలో చిరస్మరణీయం -- గూడ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) దేశం కోసం రక్తం చిందించిన త్యాగమూర్తి మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మద్దుమ్ నగర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా కీర్తిశేషులు శ్రీమతి ఇందిరా గాంధీ భారత దేశ ప్రజల కోసం తన రక్తాన్ని చిందించారని అంగరక్షకుని తుటాలకు బలై నేలకోరి ఈ దేశం కోసం నా రక్తమయిన చిందిస్తాను కానీ తేజ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని ఆమె ధైర్యంగా చెప్పేవారు దేశంలో భూసంస్కరులు చట్టాలు తెచ్చి దున్నేవానికి భూమి ఇవ్వాలని నినాదంతో ప్రతి భూమి లేని నిరుపేదలకు కోట్లాది ఎకరాలు భారతదేశంలో పంచిన చరిత్ర ఇందిరాగాంధీ అన్నారు బ్యాంకులు జాతీయం చేసి పేదలకు అందించారు మఖాన్ రోటీకపడ వినోదంతో పేదవాడికి పట్టడం అన్నము దొరికే విధంగా చట్టాలు తెచ్చారని గుర్తు చేశారు వ్యవసాయ అభివృద్ధికి ప్రాజెక్టులు నిర్మించి ఇంక్రి సాట్ లాంటి అనేకమైన వ్యవసాయ పరిశోధన కేంద్రాలను స్థాపించి ఆహార భద్రత కల్పించారు ప్రపంచ దేశాలకు శాంతిని పంపించి అమ్మగా నిలిచారు ప్రతిపక్షాలతో బిజెపి వాజ్పేయి లాంటి వారితో ఒక దుర్గ మాతగా కాళీమాతగా ఆదిశక్తిగా అభివర్ణించబడ్డారు ప్రతి

పేదవానికి బుక్కెడు అన్నం ఉండడానికి ఇల్లు వ్యవసాయ భూమి ఉండాలని భావించి బడుగు బలమైన వర్గాలు దళితుల పక్షాన నిలబడ్డారు ఆమె త్యాగం దేశం మరువపోదని మన మధ్యలో లేకున్నా సూర్య చంద్రుడు ఉన్నంతవరకు ఈ ప్రపంచంలో ఇందిరాగాంధీ పేరు ఉంటదని అన్నారు రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగిస్తూ నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఆదర్శంగా నిలిచారు త్యాగమూర్తి చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు భారత దేశ తొలి హోమ్ కేంద్రమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు కూడా ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ విముక్తిని చేసిన సర్దార్ వల్లభాయ్ పటే ల్ ను తెలంగాణ ప్రజలు మరువలేరని భారతదేశ సమగ్ర సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎనలేని సేవలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ జయమ్మ సత్యలక్ష్మి గడ్డమీది కళావతి సులోచన తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

నవంబర్ 3 న చలో సిరిసిల్ల దరువు అంజన్న టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి. తెలంగాణలోని ప్రముఖ కళాకారులందులు పాల్గొంటారు. తెలంగాణలోని కళాకారుల సంక్షేమమే పరమావధిగా, కళాకారుల బతుకుల్లో వెలుగులు నింపడానికి వారికి మేమున్నామని భరోసా నివ్వడానికి ఏర్పాటు చేసింది తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ అని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కళాకారులందరూ గూడు చెదిరిన పక్షుల వలె ఎక్కడికి అక్కడ సంస్థలు ఏర్పాటు చేసుకొని తమ ఉద్యమాలను కొనసాగించారని ఇకపైన అన్ని సంస్థలను కలిపి ఒకే గూడు కిందికి తీసుకువచ్చి ఒకే సంఘం గా ఉండాలని ప్రధాన ఉద్దేశంతో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ అనేది స్థాపించి పోరాడుదాం తెలుగు ఫోక్ అసోసియేషన్ అనే పేరుతో మీ ముందుకు వస్తున్నామని అన్నారు. నవంబర్ 3న సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6 గంటల నుండి ఈ యొక్క ఫోక్ నైట్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో తెలంగాణలోన కళాకారులందరూ పాల్గొంటారని వారి ఆట,పాట అందరిని ఆహ్లాద బరితులను చేస్తోందని అదే విధంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల వారు హాజరవుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి కళాకారులు తరలివస్తున్నారని ఈ కార్యక్రమం ఒక జానపద జాతర తలపిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్విరామంగా సభను వింజవంతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని వారి కృషి హర్షించదగ్గ విషయమని అన్నారు ముఖ్యంగా ఈ సభ నిర్వహించడానికి ముందుకు వచ్చిన సిరిసిల్ల కళాకారులను ఆయన అభినందించారు.

భారతదేశ ఐక్యత శిల్పి ఉక్కుమనిషి పటేల్...

విద్యార్థులు సర్దార్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొవాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక

డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి: స్వతంత్ర భారత మొట్టమొదటి ఉప ప్రధాని మరియు హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ... బ్రిటిష్ వలస పాలన అనంతరం స్వాతంత్రం సంపాదించుకున్న భారతదేశంలో జునాగడ్, కాశ్మీర్, హైదరాబాద్ లాంటి అత్యంత సంక్లిష్టమైన సంస్థానాలతో సహా అప్పటికే ఉన్న 565 సంస్థానాలను విజయవంతంగా భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని నిర్మించిన రూప శిల్పి సర్దార్ పటేల్ అని గుర్తు చేశారు. అదేవిధంగా భారతదేశాన్ని రాజకీయంగా, భౌగోళికంగా ఏకీకృతం చేశారని, తద్వారా పరిపాలన ఐక్యత సాధించాలని గుర్తు చేశారు.

భారతదేశ ఐక్యత శిల్పి ఉక్కుమనిషి పటేల్...

దేశవిభజన అనంతరం వివిధ ప్రాంతాల్లో జరిగిన అల్లర్లను సమర్థవంతంగా అణిచివేసి దేశ సార్వభౌమ అధికారాన్ని కాపాడిన మహానీయుడని గుర్తుచేశారు. విద్యార్థులు సర్దార్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ సమైక్యతను, సమగ్రతను సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలని, ప్రజలందరిలో సోదర భావాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులచే దేశ ఐక్యత మరియు అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి రవికుమార్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఎన్. సురేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే. సురేష్ అధ్యాపకులు డాక్టర్ నీలిమ, డాక్టర్ టి. శ్రీకృష్ణ, నరేందర్ రెడ్డి, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ హృదయ రాజు, మంజుల తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో జాతీయ నేతలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉక్కు మనిషి,దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు,దేశ మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో చెల్లాచెదురుగా ఉన్న 562 సంస్థానాలను ఏకం చేసి,నేటి అఖండ భారతావనిని నిర్మించిన ఘనత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుందని కొనియాడారు.రైతుల సంక్షేమం కోసం,దేశ ఐక్యత,సమగ్రత కోసం ఆయన చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.

ఇందిరమ్మ ధైర్యసాహసాలు చిరస్మరణీయం:

బ్యాంకుల జాతీయీకరణ,హరిత విప్లవం,శ్వేత విప్లవం ద్వారా దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేలా చేసిన ఘనత ఇందిరాగాంధీదే అన్నారు.పేదల సంక్షేమం కోసం 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టి,పేదోడికి అండగా నిలిచారన్నారు.దేశ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ధీరవనిత ఇందిరమ్మ అని,ఆమె ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని గుర్తు చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,దేశ ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆ దిశగానే పనిచేస్తుందని,వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడకల్ మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి, అవంచ నరసింహ రెడ్డి,అజీజ్,మీసేవ మల్లేష్, నరసింహులు ,ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,గణేష్,సభావట్ రాజేందర్, శివకుమార్, లక్ష్మయ్య,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామం లో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో

అలరించిన కూచిపూడి నృత్యం

ఉప్పల్,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో రేపటి నుండి 14వ్త నవంబర్ వరకు ఉప్పల్ మినీ శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు మినీ శిల్పారామం లో "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో" నిర్వహించడం జరుగుతుంది. భారతదేశం లో వివిధ రాష్ట్రాల నుండి చేనేత కళాకారులూ ఉప్పల్ శిల్పారామం లో పద్నాలుగు రోజులు కొలువుతీరి ఉంటారు. సిల్క్ చీరలు, కోసం, మల్బరీ, కాటన్, తస్సార్, చెందేరి, కాంచీపురం, వేంకటగిరి, మంగళగిరి, ధర్మవరం, పోచంపల్లి, జాంధానీ , పష్మీనా, చీరలు ఫాబ్రిక్స్, డ్రెస్ మెటీరియల్స్, స్కార్ఫ్స్, లెహంగాలు, టవల్స్, వాల్ హ్యాంగింగ్స్, వుల్లెన్ శాలువాలు మొదలైన వి సందర్శకులకు అందుబాటులో ఉంటాయి. శనివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీలత నారపురాజు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అడుగులు, జతులు,గోవర్ధన గిరిధారి, కొమ్మలాలా, నమో నమో గణనాయక, శంకర శ్రీగిరి, గోవిందాశ్రీత, శ్రీ రామ స్తుతి, కందర్ప శివ స్తుతి బాలగోపాలా తరంగం మొదలైన అంశాలను కళాకారులూ ప్రదర్శించారు. శ్రీమతి అనంత లక్ష్మి, లలిత సుధాకర్, డాక్టర్ సాగి కమలాకర శర్మ, అడపా భరణి, సుష్మ ఉదయ్ వారు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్పల్లి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని సర్దార్ పటేల్ నగర్లో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అఖండ భారతదేశ నిర్మాణంలో సర్దార్ పటేల్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువభారత్ ప్రతినిధులు, కార్యకర్తలు పలు కాలేజీల విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

జాఫర్ గూడా కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలి, బింగి దేవదాసు గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు/ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని జాఫర్ గూడా లో శనివారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులు బింగి దేవదాసు గౌడ్ తెలిపారు. జాఫర్ గూడా గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మొగుళ్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గంగాదేవి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర మల్లేష్, కోశాధికారిగా ఏ కరుణాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోమన్న, నజీర్ ఘరి, జైపాల్ రెడ్డి, సుభాష్, ఖలీల్, సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వర్ధ సాయి గౌడ్ ను గ్రామ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బింగి దేవదాసు గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర వెంకటేష్, ఉప సర్పంచ్ బద్దం జంగారెడ్డి, ఎలిమినేటి శంకర్ రెడ్డి, ఎర్ర జంగయ్య, బక్కంతట్ల వెంకటేష్, ఎండి నజీర్, వార్డు సభ్యులు ఉదయ్ రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి మహా ర్యాలీకి సర్వం సిద్ధం..ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం

నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నేడు జరగనున్న ఇండియా కూటమి మహా ర్యాలీ ఏర్పాట్లు పూర్తయ్యాయని,తెలంగాణ ఎంపీల బృందంతో కలిసి పరిశీలించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లు రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివస్తున్నారని,అయితే ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు, అదనపు బోగీలు కేటాయించకపోవడం రాజకీయ వివక్షకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.అయినప్పటికీ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపుతో ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని,రామ్ లీలా మైదానం పూర్తిగా నిండిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ర్యాలీ దేశ రాజకీయ చరిత్రలో గొప్ప విజయంగా నిలుస్తుందని అన్నారు.ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాటం ఆగదని,ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అక్టోబర్ 6,7,8,9 తేదీల్లో దేశవ్యాప్తంగా నిరసనలు చేసినా స్పందన లేదని,ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించడంలో విఫలమైతే అభిశంసన ప్రక్రియ తప్పదని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఫలితాలు బీజేపీకి హెచ్చరిక:
ఇటీవల వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి ప్రజల నుంచి వచ్చిన హెచ్చరిక అని అన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న నాగ్ పూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి,ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి పరిధిలో సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి గెలవడం మారుతున్న రాజకీయ పరిస్థితులకు నిదర్శనమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని,రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఇందిరా గాంధీకి నివాళులు:
అలాగే భారత తొలి మహిళా ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.దేశ ఐక్యత,సమగ్రత,హరిత విప్లవం ద్వారా ఆహార స్వయం సమృద్ధి సాధించడంలో ఆమె సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

జస్టిస్ జి. రాధారాణి

ఎల్బీనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య విలువలు, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ జస్టిస్ జి. రాధారాణి అన్నారు. న్యాయవ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు తొలగినప్పుడే అందరికీ సమాన న్యాయం అందుతుందని పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లోని మహాత్మాగాంధీ న్యాయ కళాశాల ప్రాంగణంలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు జిల్లా అధ్యక్షుడు అబ్బగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 'రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర'పై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.
ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ అన్యాయానికి గురైన వారికి న్యాయవాదులు అండగా నిలవాలని, న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తితో ధైర్యంగా తమ వాదనలు వినిపించాలని సూచించారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి కరణ్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి హనుమంతరావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు సి.హెచ్. శైలజ పాల్గొన్నారు.
ఐలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక
మహాసభలో ఐలు రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బి. శివకుమార్ గౌడ్, అధ్యక్షుడిగా కే. అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అబ్బగాని వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా టి. సంధ్యారాణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ గౌడ్, చాముండరి కుమారి, బి. చంద్రశేఖర్ ఆజాద్, సహాయ కార్యదర్శులుగా శ్రీ రామాంజనేయులు, మంజుల దేవి, బి. శ్రీదేవి ఎన్నికయ్యారు.

పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, యువ న్యాయవాదులు, న్యాయ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భార్య కాటికి భర్త జైలుకా ?

షాద్‌నగర్ మాత శిశు మరణం లో బిగ్ ట్విస్ట్

ఆసుపత్రి నిర్లక్ష్యం పక్కకు.. భర్త రమేష్ పోలీస్ కస్టడీకి!

న్యాయం అడగడానికి వెళ్తే భర్తపైనే పాత కేసుల పేరిట వేధింపులా? మండిపడుతున్న కుటుంబ సభ్యులు

డాక్టర్ల నిర్లక్ష్యాన్ని తొక్కిపెట్టే కుట్ర.. శవాన్ని తీసుకొచ్చినా అప్పగించని వైన

పోలీస్ స్టేషన్ ఎదుట రమేష్ సోదరుడి సంచలన వ్యాఖ్యలు: అసలు ఏం జరుగుతోంది?

రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి , ప్రజా జ్యోతి (అక్టోబర్ 31)
షాద్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో వైద్యుల నిర్లక్ష్యానికి నిండు గర్భిణి రాధా, ఆమె కడుపులోని శిశువు బలైన ఘటన రోజుకో మలుపు తిరుగుతూ పెను దుమారం రేపుతోంది. భార్య, పుట్టబోయే బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న భర్త మల్లని రమేష్ కుమార్‌కు న్యాయం చేయాల్సింది పోయి, పోలీసులు ఆయన్నే అదుపులోకి తీసుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వైద్యుల నిర్లక్ష్యాన్ని పక్కకు నెట్టి, పాత గొడవలను తెరపైకి తెచ్చి రమేష్‌పై అక్రమ కేసులు బనాయించే కుట్ర జరుగుతోందని బాధితుడి సోదరుడు పోలీస్ స్టేషన్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీస్ స్టేషన్ వద్ద రమేష్ సోదరుడు తెలిపిన వివరాలు:
మధ్యాహ్నం వరకు అంతా సజావుగానే ఉంది:
తన పినతండ్రి కొడుకైన రమేష్ భార్య రాధాను డెలివరీ నిమిత్తం ఉదయం 11 గంటల సమయంలో షాద్‌నగర్ ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో 'డెలివరీ మంచిగానే అవుతుంది, సాధారణ ప్రసవమే' అని వైద్యులు భరోసా ఇచ్చారని చెప్పారు.
సాయంత్రానికి శవమైంది.. మెటర్నిటీ హాస్పిటల్ లో చేర్చుకోలేదు:
సాయంత్రం 4 నుంచి 5 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా తీవ్రమైన ఫిట్స్ వచ్చాయని, పల్స్ పడిపోయిందని చెబుతూ రాధా అక్కడే చనిపోయిందని పేర్కొన్నారు. అయితే కడుపులోని బిడ్డనైనా కాపాడవచ్చని చెప్పి, ఆసుపత్రి సిబ్బందే అంబులెన్స్ మాట్లాడి గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించారని తెలిపారు. తీరా మెటర్నిటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆమె అప్పటికే చనిపోయిందని అక్కడి వైద్యులు స్పష్టం చేస్తూ అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించారని చెప్పారు.

షాద్‌నగర్‌కు శవాన్ని తీసుకొచ్చినా లోపలికి రానివ్వలేదు:
హైదరాబాద్ మెటర్నిటీ హాస్పిటల్, హాస్పిటల్, నుంచి తిరిగి మృతదేహాన్ని ప్రైవేట్ అంబులెన్స్‌లోనే షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తే, కనీసం మార్చురీలోకి కూడా తీసుకెళ్లనీయకుండా బయటే ఉంచేశారని ఆరోపించారు. ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు రావడం జరిగిందని తెలిపారు.

భర్త రమేష్‌ను అదుపులోకి తీసుకోవడం వెనుక కుట్ర:
ఆసుపత్రి వద్ద వాగ్వాదం జరుగుతున్న సమయంలో రమేష్‌పై దాడి జరుగుతుందన్న సాకుతో పోలీసులు ఆయన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని తొలుత చెప్పారన్నారు. తీరా చూస్తే, అత్తగారి కుటుంబంతో గతంలో జరిగిన చిన్నపాటి కుటుంబ మనస్పర్థలను (ఇదివరకే పెద్దమనుషుల సమక్షంలో రాజీ కుదిరి పరిష్కారమైన పాత విషయాలను) ఇప్పుడు తెరపైకి తెచ్చి రమేష్‌పై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపేందుకు అత్తగారు ప్రయత్నిస్తున్నారని, దీని వెనుక ఆసుపత్రి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చే కుట్ర దాగి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డెడ్‌బాడీ ఎక్కడుందో ఇప్పటికీ సమాచారం లేదు:
ఆసుపత్రి వద్ద ఉన్న మృతదేహాన్ని పోలీసులు వేరే అంబులెన్స్‌లోకి ఎక్కించి ఎటో తీసుకెళ్లారని, ఇప్పటివరకు ఆ డెడ్‌బాడీ ఎక్కడుందో బాధిత కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వాపోయారు.

అసలు దోషులను వదిలేసి.. బాధితుడిపైనే ప్రతాపమా?
డెలివరీ కోసం వస్తే ఐదున్నర గంటల పాటు ఉంచి, మహిళ మృతికి కారణమైన డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం.. పుట్టెడు దుఃఖంలో ఉన్న భర్తను అదుపులోకి తీసుకోవడం పట్ల ప్రజాసంఘాలు, గ్రామస్థులు భగ్గుమంటున్నారు. మరణానికి బాధ్యులైన వైద్య బృందంపై సమగ్ర విచారణ జరపకుండా, ఈ కేసును దారిమళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి.

రెజ్యూనెన్స్ స్కూల్లో సమ్మిట్ ప్రదర్శన

ఉప్పల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): ఉప్పల్ భాగయత్ లోని రెజోనెన్స్ స్కూల్ లో సమ్మిట్ ప్రదర్శన ప్రిన్సిపల్ మాధురి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. సైన్స్ గణితం, తెలుగు, బయాలజీ, సంగీతం, వివిధ విభాగాలలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి రంగాలలో ప్రతిభను ఆధారంగా విద్యార్థుల స్వయంగా ప్రాజెక్టు వర్క్ తయారుచేసి స్కూల్ ఆవరణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.వీరు తయారు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాలలో వారి వారి ప్రతిభను గొప్పగా ప్రదర్శించారు అని విద్యార్థులను అభినందించారు వారి ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

ఆపదలో ఉండి మెరుగైన వైద్యం కోసం చూసే ప్రతీ ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)
చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 129 – సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన రాగి పుష్పవతి భర్త లేట్ రాగి రవి అనే లబ్ధిదారులకు మంజూరైన (రూ.3,50,000/–) ఎల్వోసీ పత్రాలను డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కలిసి లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఆలోచనతో పేద ప్రజల ఆరోగ్య భద్రతకై పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ లో ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ కార్మిక సంఘం 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు ఏఐటీయూసీ నాయకత్వంలో జగద్గిరిగుట్ట షాపూర్ నగర్ జీడిమెట్ల ఆర్టీసీ డిపో శ్రీనివాస్ నగర్ గాంధీనగర్లో ఎఐటియుసి జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎండి యూసుఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కార్యదర్శి కే స్వామి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ పాలనలో బానిసత్వంగా పనిచేస్తున్నటువంటి కార్మికులను ఏకతాటిపై తీసుకువచ్చి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. ఈ దేశంలో ఏ కార్మిక సంఘానికి లేని చరిత్ర ఏఐటీయూసీ ఉన్నదని ఏఐటిసి పోరాటం వల్లే బ్రిటిషర్లు కార్మికుల పని దినాలను , జీతభత్యాల కోసం అడిగే హక్కును, సంఘం ఏర్పరచుకునే హక్కును, ఈఎస్ఐపిఎఫ్ కనీస వేతనాల హక్కును నేడు అనుభవిస్తున్నారంటే దానికి ఏఐటీయూసీ చేసిన పోరాటమే కారణమని అప్పటి నుండి నేటి వరకు కార్మికుల కోసమే పనిచేస్తున్న జాతీయ సంఘం ఏఐటీయూసీ కావున ఏఐటియుసి నీ మరింత బలోపేతం చేసి ఈ దేశంలో కార్మిక రాజ్యాన్ని తీసుకురావాలని అందుకు కార్మిక లోకం సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఐటీయూసీ నాయకులు నరసింహ రెడ్డి రవి ముసలయ్య సామిల్ మల్లేష్ స్వామి డానియల్ పాషా జ్ఞానేశ్వర్ రాజేంద్రరెడ్డి ఖాయం బిఎల్ నారాయణ రాజేష్ బాబు యాదగిరి రమేష్ శ్రీనివాస్ కనకయ్య మజ్జి గౌరీ నరసింహులు విట్టల్ లతోపాటు కార్మికుల పాల్గొన్నారు

చేవెళ్ల కోర్టులో ఉచిత వైద్య శిబిరం

న్యాయవాదులు, సిబ్బందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్తాపూర్‌లోని జర్మన్ టైం హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు, సీనియర్ న్యాయమూర్తి దశరథ రామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిబిరంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇలాంటి వైద్య శిబిరాలు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆపన్న హస్తం..సీఎం సహాయ నిధి

మాదాయిపల్లిలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): పేద ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని మాదాయిపల్లి గ్రామానికి చెందిన బూషముని శారద,సనాతన మల్లేశ్వరి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు.వారి హాస్పిటల్ పత్రాలను వెల్జాల్ నాయకులు అజీజ్ కు అందజేయగా,ఆయన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు.మల్లేశ్వరి భర్త గన్నోజు శివాచారికి రూ.25,500,శారద భర్త రామస్వామికి రూ.16,000 చెక్కులను అందజేశారు. మొత్తం రూ.41,500 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాదాయిపల్లి ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు,ఏ.శ్రీనివాస్ గౌడ్,ఎం. యాదయ్య,బి. చంద్రమౌళి,బి. రవికుమార్,టీ.భాస్కర్,చిల్కం చంద్రయ్య,మదిగట్ల అమరేందర్, ముదిగొండ ఎల్లయ్య,చిల్కం రవి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ ట్రేడ్ లైన్స్ లేకుండా షాపులు నిర్వహిస్తే అక్రమ వ్యాపారమే

రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి వనజతారెడ్డి

శంషాబాద్ లో బియ్యం దుకాణాలపై సివిల్ సప్లై అధికారులు తనిఖీలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి వనజతారెడ్డి హెచ్చరించారు.
సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో బియ్యం దుకాణాలపై జిల్లా సివిల్ సప్లై అధికారుల ముమ్మర తనిఖీలు. బియ్యం విక్రయం, ట్రేడ్ లైసెన్సులు పరిశీలించిన జిల్లా సివిల్ సప్లై అధికారి వనజతా రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెనోవా ప్రభావంతో బియ్యం దుకాణాల యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు శంషాబాద్ లోని బియ్యం దుకాణాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. బియ్యం వ్యాపారులు వినియోగదారులు భయపడే విధంగా అధిక ధరలకు విక్రయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తేలింది అన్నారు. ధరలు నియంత్రణ కొరకే ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన బిపిటి రకానికి 66 రూపాయలు, తెలంగాణ సోనా కిలోకు 74 రూపాయలు, ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ధరలు పెరుగుతున్నాయని వినియోగదారులు అవసరం లేకుండా బియ్యాన్ని కొనుగోలు చేయకూడదన్నారు. ధరల పెరుగుదల అదుపులోనే ఉందని భరోసా ఇచ్చేందుకు తనిఖీలు అన్నారు. కొన్ని దుకాణాలలో మున్సిపల్ ట్రేడ్ లైన్స్ లేదని గుర్తించడం జరిగిందని, వారికి వారం రోజుల పాటు సమయం ఇచ్చామని ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే అది కూడా అక్రమమే అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర్లకన్న ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ, శంషాబాద్ డిప్యూటీ తహసీల్దారు వాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌తో కలిసి శక్తి స్థల్‌లో నివాళులర్పించిన ఎమ్మెల్యే

చేవెళ్ల, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఆమె సమాధి వద్ద తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను, దేశానికి ఆమె అందించిన నాయకత్వాన్ని స్మరించుకున్నారు. ఆమె సేవలు, దేశం కోసం తీసుకున్న నిర్ణయాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, సర్పంచులు మైపాల్ రెడ్డి, గౌడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, రాజశేఖర్, కేసారం శ్రీనివాస్, బుర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు నేనున్నాను

ఓంకార్ కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన సోంశెట్టి జగదీశ్వర్ ద్వితీయ కుమారుడు సోంశెట్టి ఓంకార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆ కుటుంబంలో విషాదం నెలకొంది ఇట్టి విషయాన్ని తెలుసుకొని తాండూర్ పట్టణం గ్రీన్ సిటీలో ఉన్న ఓంకార్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరమాసించి ఓంకార్ ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఓంకార్ కుటుంబానికి ధైర్యం చెప్పి నేనున్నాను అధైర్య పడొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి బషీరాబాద్ మండలం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి పట్లోళ్ల నర్సింలు వరాల శ్రీనివాస్ రెడ్డి రవి శంకర్ పటేల్ జీవన్గీ ఉపసర్పంచ్ జర్నప్ప బిఆర్ఎస్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు దస్తయ్య గౌడ్ అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు

పౌర హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించిన అధికారులు!

గోవిందాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం.. డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్, ఎస్సై భరత్ భూషణ్ హాజరు

మోమిన్‌పేట్: అక్టోబర్ 31 ప్రజా జ్యోతి మోమిన్‌పేట్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్, మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్ ముఖ్యంగా పాల్గొని గ్రామస్తులకు పౌర హక్కులు, రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు. కుల, మత, వర్గ భేదాలకు తావులేకుండా అందరూ సమానత్వ భావనతో మెలగాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. సమాజంలో వివక్షకు తావులేకుండా, చట్టాల పట్ల గౌరవంతో శాంతియుత వాతావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి జగన్ రెడ్డి, గిర్దావర్‌తో సరిత పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ ప్రథమ వర్ధంతికి హాజరైన గుజ్జరి రాఘవేందర్

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ మున్సిని స్వరూప యొక్క ప్రథమ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలకొండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుజ్జరి రాఘవేందర్,తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,దేవునిపడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మాజీ ఎంపిటిసి స్వరూప గ్రామ అభివృద్ధికి,ప్రజా సేవకు చేసిన కృషిని స్మరించుకున్నారు.ఆమె సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని కొనియాడారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి సుచరిత

అత్తాపూర్, మైలార్దేవుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమం

పాల్గొన్న రాజేంద్రనగర్ కోర్టు న్యాయమూర్తులు సుచరిత, స్వప్న

రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) బాలికల రక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సుచరిత అన్నారు. సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అత్తాపూర్, మైలార్దేవుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తులు సుచరిత, స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జిలు సుచరిత, స్వప్న మాట్లాడుతూ బాలబాలికలపై జరిగే లైంగిక వేధింపులు, నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 18 ఏళ్ల లోపు బాలబాలికలకు పోక్సో చట్టం 2012 రక్షణ కల్పిస్తుందని తెలిపారు. బాలికలు తమ హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పిల్లల రక్షణ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహచారి, మైలార్దేవుపల్లి సీఐ శ్రీనివాస్, న్యాయవాదులు బండయ్య, సుజాత, ఉపాధ్యాయులు రజియా బేగం, సాయి ప్రసాద్ రావు, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులారా.. మీ ఓటు హక్కును నమోదు చేసుకోండి

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పట్టభద్రుడి ఓటు కీలకం

"పట్టభద్రుల ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి గడువు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ - మహబూబ్ నగర్ - రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి గడువు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని,ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని,తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని,విద్యావంతుల అభిప్రాయాలకు, యువత భవిష్యత్తుకు, నిరుద్యోగుల ఆశలకు,సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కాంగ్రెస్ అంటేనే కరువు -- రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం

పరిగి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మహమ్మదాబాద్ మండలాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని, రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానికి సాగునీరు అందించడంలో, యూరియా సరఫరా చేయడంలో, రైతుబంధు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చులకన భావం? ఎందుకింత నిర్లక్ష్యం? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించి, సమయానికి యూరియా సరఫరా చేస్తూ రైతులను రాజులుగా చూసుకున్నామని గుర్తుచేశారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకుండా, సాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేసి రైతుల పంటలను నష్టాలపాలు చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల విద్యుత్, సకాలంలో యూరియా, సాగునీరు అందించడంతో పాటు ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని కొప్పుల మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఊపిరితిత్తుల సమస్యతో కార్మికుడికి అస్వస్థత

అప్రమత్తమైన స్థానిక కౌన్సిలర్

స్పందించిన చైర్‌పర్సన్ ఆర్థిక సహాయం

బి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

తాండూరు అక్టోబర్ 31 ప్రజాశక్తి :- తాండూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పాత తాండూర్ 15వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు జె. నవీన్ కుమార్ ఊపిరితిత్తుల సమస్యతో అస్వస్థతకు గురయ్యారు విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ ఎల్లప్ప అప్రమత్తమై చికిత్స కోసం హైదరాబాద్ తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వార్డు కౌన్సిలర్ విన్నపంపై తక్షణమే స్పందించిన చైర్‌పర్సన్, వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో చొరవ చూపి ఆర్థికంగా ఆదుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ దివిటి ఎల్లప్పలకు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- కొత్త అలైన్మెంట్ తో వేలాది కుటుంబాలు నిద్రలేని రాత్రులు
- బిల్డర్ కోసం వేల కుటుంబాలను ఇబ్బంది పెట్టడం సరికాదు
- మాజీ మంత్రి హరీష్ రావు
- కోకాపేట హెచ్ఎండీఏ రోడ్డు కొత్త మార్కింగ్ పై స్థానికుల ఆందోళన
- కోకపేట సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్ వద్ద పరిశీలన
- మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శ్రవణ్,బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కోకాపేటలో హెచ్ఎండీఏ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన కొత్త మార్కింగ్ పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శ్రవణ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నార్సింగి సర్కిల్ పరిధిలోని కోకాపేట సెవెన్ హిల్స్ అపార్ట్ మెంట్ వద్ద పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.మార్కింగ్ తో ప్రభావితమయ్యే కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 100 అడుగుల రోడ్డు కోసం మార్కింగ్ ఇచ్చారని, 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక హనుమాన్ ఆలయాన్ని కాపాడటంతో పాటు అపార్ట్ మెంట్లు, ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్క నుంచి అలైన్ మెంట్ మార్చి గెజిట్ విడుదల చేశామని తెలిపారు.ప్రస్తుతం ఒక్క బిల్డర్ ప్రయోజనాల కోసం పాత అలైన్ మెంట్ ను మార్చి కొత్త గెజిట్ తీసుకొచ్చారని ఆరోపించారు. దీంతో వేలాది కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయని, రాధా రియల్టీ వ్యవహారంతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా, పత్రికల్లో ప్రకటన ఇవ్వకుండా కొత్త గెజిట్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. వెంటనే కొత్త గెజిట్ ను రద్దు చేసి, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన పాత అలైన్ మెంట్ నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. బిగ్ బ్రదర్స్ స్కూల్ కోసం ఒక రోడ్డు, రాధా రియల్టీ కోసం మరో రోడ్డు మార్చుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఒకరి స్కూల్ కోసం మరో స్కూల్ ను, ఒకరి అపార్ట్ మెంట్ కోసం మరో అపార్ట్ మెంట్ ను కూల్చివేస్తారా అని ప్రశ్నించారు. అపార్ట్మెంట్ లో ఉన్న వేలాదిమంది ప్రజల కొరకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలోకి వ్యవసాయం

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కర్షకులతో కలసి ఎండిన పంట పొలాల పరిశీలన
- కరువు మండలాలపై దృష్టి సారించిన కిషన్ రెడ్డి
- నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు నీరు లేక రైతుల కన్నీరు
- తరచూ విద్యుత్ కోతలతో మరమ్మతులకు మోటార్లు
- పంటలు ఎండుతున్న రైతులకు భరోసా ఇవ్వని ఎమ్మెల్యే
- సమస్యలను ఏకరువు పెట్టిన పలువురు అన్నదాతలు

యాచారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): కరువు మండలాలపై బిఆర్ఎస్ నేతలు మరింత దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయి పర్యటనలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై ఉద్యమాన్ని విస్తృతం చేసింది. కాంగ్రెస్ పాలన వైఫల్యంతో అన్నదాతల వ్యవసాయం మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి చెప్పారు. శనివారం మల్కీజుగుడలో కరువుతో ఎండిన పంటలను రైతుల కడగండ్లను మంచిరెడ్డి కిషన్ రెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటలకు సాగునీరు అందక ఓవైపు చేతికి అందిన పంటలు ఎండిపోవడంతోపాటు తరచూ విద్యుత్ కోతలతో మోటార్లు మరమ్మతులకు లోనవుతున్నాయని రైతులు ఏకరువు పెట్టారు. గత ప్రభుత్వం సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా క్రమం తప్పకుండా విద్యుత్ సరఫరాతో రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పంట పెట్టుబడుల కోసం లక్షలు వెచ్చించి పంట చేతికందకపోవడంతో ఆందోళనలో ఉన్న రైతులకు అండగా నిలవాలని ఈ క్రమంలో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా వర్షా బావ పరిస్థితులు లేకపోవడంతో పంటలు నష్టానికి గురవుతుంటే రైతుల్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చేలా ఎమ్మెల్యే సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదని మండిపడ్డారు. అనంతరం విద్యుత్ కోతలపై మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ ను సందర్శించి లాగ్ బుక్ లోని వివరాలను పరిశీలించారు. రైతుల సంక్షేమం దృష్ట్యా విద్యుత్ కోతలు లేకుండా కరెంటు సరఫరా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పాశ్చ్య భాష, రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి తదితర బిఆర్ఎస్ శ్రేణులు కిషన్ రెడ్డి వెంటనున్నారు.

అనాథ చిన్నారులకు ఆపన్నహస్తం

సేవే లక్ష్యంగా డాక్టర్ దీప్తి ఫౌండేషన్ ముందడుగు 35 మంది చిన్నారులకు నిత్యావసర సరుకుల అందజేత

రాంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): సమాజంలో ఆదరణకు నోచుకోని చిన్నారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి పేర్కొన్నారు. మానవత్వమే నిజమైన సేవకు పునాదిగా భావిస్తూ డాక్టర్ దీప్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ సమీపంలోని చెర్లపల్లి ప్రాంతంలో ఉన్న పీర్స్ చిల్డ్రన్స్ అనాథాశ్రమంలో చిన్నారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న 35 మంది చిన్నారుల రోజువారీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బియ్యం, పప్పులు, వంట నూనెతో పాటు ఇతర నిత్యావసర ఆహార పదార్థాలను అందజేశారు. చిన్నారుల పోషకాహార అవసరాలకు కొంతమేర తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రసూతి, స్త్రీరోగ వైద్య నిపుణురాలు, లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి మాట్లాడుతూ, వైద్య వృత్తి కేవలం రోగులకు చికిత్స అందించడానికే పరిమితం కాకుండా సమాజంలోని నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులకు చేయూతనివ్వడంలోనూ ముందుండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తల్లిదండ్రుల ఆదరణకు దూరమైన చిన్నారులకు ప్రేమ, ఆప్యాయత, పోషకాహారం, నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయవచ్చని పేర్కొన్నారు. చిన్నారులకు ఆర్థిక సహాయం అందించడం ఎంత ముఖ్యమో, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమాజంలో గౌరవప్రదంగా ఎదిగే అవకాశాలను కల్పించడం కూడా అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు తమ వంతు సామాజిక బాధ్యతగా ఇటువంటి ఆశ్రమాలకు సహకారం అందించాలని కోరారు. మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యతలను ప్రోత్సహించే లక్ష్యంతో డాక్టర్ దీప్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రతినిధులు వివరించారు. భవిష్యత్తులోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వైద్య సేవలతో పాటు సామాజిక సేవ కూడా తమ బాధ్యతగా భావిస్తూ చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వడం అభినందనీయమైన విషయమని ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఇందిరా గాంధీకి తోటకూర అజయ్ యాదవ్ ఘన నివాళి

దేశ సమగ్రత, అభివృద్ధి, పేదల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి : భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరొందిన స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి, ఇందిరానగర్ కాలనీలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశాభివృద్ధిలో ఆమె పోషించిన కీలక పాత్ర, ప్రజల పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశింబౌలిలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం.. పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మొయినాబాద్: అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని కాశింబౌలి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ మోడీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతారెడ్డి, నరోత్తం రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, నక్కలపల్లి మాజీ సర్పంచ్ అంజయ్య గౌడ్, ఎత్తుబారుపల్లి సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణను విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 208వ వారం మహా అన్నదానం

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్

శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 208వ వారాల మహా అన్నదాన కార్యక్రమం గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గత 208 వారాలుగా ఆగకుండా ప్రతి వారం నిరుపేదలకు అన్నదానం చేస్తూ రికార్డు సృష్టించిన హోప్ ఫౌండేషన్,ఈ 208వ వారం సందర్భంగా ప్రత్యేక మహా అన్నదానం చేపట్టింది.చందానగర్,గంగారం ప్రధాన రోడ్డులోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లకు కడుపునిండా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 208 వారాల క్రితం మొదలుపెట్టిన ఈ అన్నదాన యాత్ర నేడు 208 వారాలకు చేరడం చాలా సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు హాజరై ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో విషాదం.. విద్యుదాఘాతంతో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి

పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పరుగులు.. పంట పొలంలో విద్యుత్ తీగలే మృత్యుపాశం

కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థుల దుర్మరణం.. ఘటనపై పోలీసుల విచారణ

మొయినాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మద్యం సేవించేందుకు బహిరంగ ప్రదేశానికి వెళ్లిన ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి భయంతో పరుగులు తీస్తున్న క్రమంలో పంట పొలానికి అడవి పందుల బెడద నుంచి రక్షణగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాత పడ్డారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు శుక్రవారం రాత్రి పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న బహిరంగ ప్రదేశానికి మద్యం సేవించేందుకు వెళ్లారు. అక్కడ మద్యం సేవిస్తుండగా అటుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనం వచ్చింది. పోలీసులను చూసిన విద్యార్థులు భయపడి అక్కడి నుంచి పరుగులు తీశారు.

ఈ క్రమంలో సమీపంలోని పంట పొలం చుట్టూ అడవి పందుల నుంచి పంటను కాపాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు ఇద్దరు విద్యార్థులు తగిలారు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతులను హైదరాబాద్‌లోని అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయి చరణ్ (20), బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20)గా గుర్తించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

విద్యుత్ తీగల ఏర్పాటుపై విచారణ

పంట పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమా? వాటిని ఏర్పాటు చేసిన వ్యక్తి నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు యువ విద్యార్థుల మృతితో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం. . కేజీ రెడ్డి కళాశాల అటానమస్ హోదా రద్దు చేయాలి

హాస్టల్ సదుపాయాలు కల్పించకుండా విద్యాసంస్థను ఎలా కొనసాగిస్తారు?

ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు రామగాళ్ల కుమార్ మాదిగ డిమాండ్

మొయినాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అటానమస్ హోదాను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు రామగాళ్ల కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరిపడా హాస్టల్ సదుపాయాలు కల్పించకుండా కళాశాలను ఎలా కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. మొయినాబాద్ పరిధిలో కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన విద్యాసంస్థల్లో ఇలాంటి విషాద ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు.

కళాశాల యాజమాన్యం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు, విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు అవసరమైన వసతి, హాస్టల్ సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఇద్దరు విద్యార్థుల మృతిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని, ఘటనకు దారితీసిన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల ప్రాణాలు, భవిష్యత్తును పణంగా పెడుతున్న ఇలాంటి విద్యాసంస్థల గుర్తింపును, అటానమస్ హోదాను రద్దు చేయాలని ఆయన అన్నారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రామగాళ్ల కుమార్ మాదిగ హెచ్చరించారు.

ప్రభుత్వ రుణం పేరుతో సైబర్ మోసం

వ్యాపార రుణం ఇప్పిస్తామని రూ.3.76 లక్షలు స్వాహా

ప్రభుత్వ పథకం పేరుతో వల.. విడతలవారీగా డబ్బుల వసూలు

చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పథకం కింద వ్యాపార రుణం ఇప్పిస్తామని నమ్మించిన సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తికి కుచ్చుటోపీ పెట్టారు. వివిధ రకాల రుసుముల పేరుతో బాధితుడి నుంచి రూ.3,76,445 కాజేశారు. ఈ ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్తేపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కేతకూర్వ శ్రీనివాస్ (39)కు ఫిబ్రవరి 19న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా వ్యాపార రుణం ఇప్పిస్తామని నమ్మించారు. ఈ పథకం కింద 35 శాతం రాయితీ, ఏడాదికి 4 శాతం వడ్డీతో పాటు ఏడాది పాటు నెలవారీ వాయిదాల చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుందని ఆశ చూపారు. అనంతరం రుణ వ్యవహారాల నిర్వాహకుడిగా పరిచయం చేసుకున్న వ్యక్తి వాట్సాప్ ద్వారా ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, లావాదేవీల పట్టిక తదితర పత్రాలను సేకరించాడు.

నకిలీ అనుమతి పత్రంతో వసూళ్లు

రుణం మంజూరైనట్లు నకిలీ అనుమతి పత్రాన్ని ఈ-మెయిల్ ద్వారా పంపించారు. మొదట భద్రతా సొమ్ము పేరుతో డబ్బులు వసూలు చేశారు. ఆ తర్వాత రుణ ప్రక్రియ, బీమా, నిరభ్యంతర పత్రం, రిజర్వ్ బ్యాంక్, జాతీయ చెల్లింపుల సంస్థ, ఖాతా అనుసంధానం తదితర కారణాలతో విడతలవారీగా డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశారు. బాధితుడు ఫోన్‌పే, గూగుల్ పే, బ్యాంకు నగదు బదిలీ విధానాల ద్వారా మొత్తం రూ.3,76,445 చెల్లించాడు. అయినా రుణం మంజూరు కాకపోవడంతో నిందితులకు ఫోన్ చేయగా అందుబాటులో లేకుండా పోయారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు.

కేసు నమోదు.. దర్యాప్తు

బాధితుడి ఫిర్యాదు మేరకు తొలుత సైబరాబాద్ సైబర్ నేరాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అనంతరం కేసు చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయింది. ప్రస్తుతం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నంబర్ 728/2026గా నమోదు చేసి, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లు, సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనల ప్రకారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల సూచనలు

- ప్రభుత్వ రుణాలు ఇప్పిస్తామని ఫోన్ లేదా సందేశాల ద్వారా సంప్రదించే అపరిచితులను నమ్మవద్దు.
- భద్రతా సొమ్ము, బీమా, రుణ ప్రక్రియ రుసుముల పేరుతో వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపవద్దు.
- ప్రభుత్వ పథకాల వివరాలను సంబంధిత కార్యాలయాలు లేదా అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలి.
- రహస్య సంకేతాలు, బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దు.
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలి లేదా జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు.

వాసవి నగర్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

యువజన నాయకులు ఆకారపు అరుణ్ పటేల్

ఉప్పల్,అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): వాసవి నగర్‌లోని సీట్ నంబర్ 1, 2, 3, 4, 5 ప్రాంతాల్లో దోమల బెడద అధికంగా ఉండటంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈసమస్య ను ఆకారపు అరుణ్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లడం జరిగింది.ప్రజల సమస్యపై తక్షణమే స్పందించిన ఆకారపు అరుణ్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి, దోమల నివారణ కోసం ఫాగింగ్ వాహనాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రాజేష్ స్వయంగా ముందుండి, ఫాగింగ్ వాహనం ద్వారా వాసవి నగర్‌లోని అన్ని సీట్ నంబర్లలో దోమల నివారణ కార్యక్రమం సక్రమంగా జరిగేలా పర్యవేక్షించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల బాధ్యతతో స్పందించి, వెంటనే ఫాగింగ్ వాహనాన్ని ఏర్పాటు చేసిన ఆకారపు అరుణ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

పట్టభద్రుల ఎన్నికలపై సమన్వయ సమీక్ష దిశా నిర్దేశం

యాచారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటును నమోదు చేసుకునేలా చూడాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటు నమోదుపై మండల బిఆర్ఎస్ శ్రేణులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న మహబూబ్నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందన్నారు. పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు సమీపిస్తుండడంతో నవంబర్ 6లోగా ఓటు నమోదు చేసుకునేలా విస్తృతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులంతా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ్య భాష పలువురు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

మైనారిటీలు, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండీ అబ్దుల్ సయాద్

మొయినాబాద్: అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా ఎండీ అబ్దుల్ సయాద్ నియమితులయ్యారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సయాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మైనారిటీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎండీ అబ్దుల్ సయాద్ తెలిపారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసంశీ

ప్రజాస్వామ్య విలువల కాపాడటం కోసం, ప్రజల గొంతుకను దేశ రాజధానిలో వినిపించడం కోసం

ఢిల్లీకి పయనమైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ రఫీక్

ఉప్పల్,అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనది ప్రతి పౌరుడి ఓటు హక్కును, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల రక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ ఢిల్లీకి పయనమయ్యారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం కోసం, ప్రజల హక్కుల కోసం జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ప్రజల హక్కుల కోసం పోరాటం ప్రజాస్వామ్యం కోసం ఉద్యమం రాజ్యాంగ పరిరక్షణే మన సంకల్పం

వార్డు సభ్యుల ఫోరం పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మహ్మద్ ఇస్మాయిల్ నియామకం

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి



పరిగి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం పరిగి శాసనసభ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మహ్మద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి అక్టోబర్ 17న నియామక పత్రాన్ని జారీ చేశారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని పరిగి నియోజకవర్గంలో ఫోరం కార్యకలాపాలను విస్తరించడం, వార్డు సభ్యులను సంఘటితం చేయడం, వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేయడం వంటి బాధ్యతలను పరిగి మండలం రాపోలు గ్రామ పంచాయతీ చెందిన వార్డు మెంబర్ మహ్మద్ ఇస్మాయిల్ నిర్వర్తించనున్నారు. సంస్థను బలోపేతం చేస్తూ వార్డు సభ్యుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని ఫోరం నాయకత్వం ఆకాంక్షించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నియోజకవర్గంలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యలను ఫోరం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫోరం వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ గొట్టం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

జయంతి వేడుకల్లో పాల్గొన్న తాండూర్ బిజెపి నాయకులు

తాండూరు అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :– గుజరాత్ రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకలలో తాండూరు పట్టణానికి చెందిన బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు. దేశ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఏకతా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాల సంఖ్య ఆధారంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని 182 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఆవిష్కరించి చరిత్ర సృష్టించారని చెప్పారు. ఇంతటి మహోన్నత కార్యక్రమంలో మేమామంతా పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో తాండూరు బిజెపి ఫ్లోర్ లీడర్ 28వ వార్డు కౌన్సిలర్, బిజెపి తాండూర్ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, వికారాబాద్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు 33వ వార్డు కౌన్సిలర్ డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తపల్లి గ్రామంలో చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు లేవా

వర్షం వస్తే ఇంట్లో ఉండలేని దుస్థితి.. ఇందిరమ్మ ఇంటి కోసం చెంచు కుటుంబం ఎదురుచూపులు!

రెండో విడతలోనైనా తమకు న్యాయం చేయండి.. చెంచు మైపాల్ వేడుకోలు

చిన్నపాటి వర్షానికే కురుస్తున్న ఇల్లు.. చెంచు మైపాల్ కుటుంబం ఆవేదన

చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 31 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చెంచు మైపాల్ కుటుంబం ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూస్తూ తీవ్ర నిరాశకు గురవుతోంది.రెండో విడతలోనైనా తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతుందేమోనని ఆశగా ఎదురుచూస్తున్నామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికే తమ నివాస గృహం మొత్తం కురవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇంట్లోకి వర్షపు నీరు రావడంతో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి నెలకొందని తమ బాధను సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు.ప్రభుత్వం పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తున్నప్పటికీ,తమలాంటి చెంచు కుటుంబాలకు కనీసం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేరా అని చెంచు మైపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.రెండో విడతలోనైనా తమ కుటుంబాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులు మా కుటుంబాలని గుర్తిస్తారని వేడుకున్నారు.వర్షం పడితే ఇల్లు కురిసి,కుటుంబంతో కలిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ పరిస్థితిని అధికారులు,ప్రజాప్రతినిధులు పరిశీలించి ఆదుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

కేటీఆర్‌లో మార్పుకు కారణం ఏమిటీ

హైదరాబాద్ : గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల కాలంలో పదేపదే ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పొగుడుతున్నారు. తాజాగా తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ చంద్రబాబు నాయకత్వాన్ని మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని.. ఏపీ రాష్ట్రంలో కూడా ఇలానే ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పరిపాలిస్తున్న నేపథ్యంలో.. ఏపీలో కరువు అనేది కనిపించడం లేదని.. ప్రతికూల పరిస్థితులనూ తనకు అనుకూలంగా మార్చుకున్నారని.. అది చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం అని కేటీఆర్ అంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కరువు ఉందని.. కానీ తెలంగాణలో దాని తీవ్రత అధికంగా కనిపిస్తోందని.. దీనంతటికీ ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.నీటిని సమర్థవంతంగా వాడుకోవడంలో చంద్రబాబు చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారని.. ఏపీ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ.. నీటి నిల్వ.. నిర్వహణ విషయంలో చంద్రబాబు సమర్థత ప్రదర్శిస్తున్నారని.. రైతులను.. ప్రజలను ఆదుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అవసరం లేదని.. కమిషన్ ఇస్తే సరిపోతుందని కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పనితీరు మీద రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు బలమైన నిదర్శనమని కేటీఆర్ అన్నారు.కొండ సురేఖ తనకు క్షమాపణ చెప్పిన తీరుని కూడా కేటీఆర్ ప్రస్తావించారు. నిజం నిలకడగా ఉంటుందని.. మొన్న ఒక పత్రిక.. ఇప్పుడు కొండా సురేఖ క్షమాపణలు చెప్పారని వివరించారు. ఆమె ఇచ్చిన వివరణ చూడలేదని.. లేఖను పరిశీలించిన తర్వాత.. తమ న్యాయ బృందంతో చర్చించి.. తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాజకీయంగా కక్ష సాధింపు చేసేందుకు.. తమపై అసత్యాలు ప్రచార చేసిన ప్రతి ఒక్కరు.. పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మీద ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేసు నమోదు చేసింది. దీనిపై కూడా కేటీఆర్ స్పందించారు. త్వరలోనే రేవంత్ బోనులో నిలబడక తప్పదని హెచ్చరించారు. పరిపాలన చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తూ.. రేవంత్ కాలం గడుపుతున్నారని.. కరువులోన రైతులను ఆదుకోవడంలో రేవంత్ విఫలమయ్యారని.. ఇతర రాష్ట్రాల నుంచి నేర్చుకోవాల్సిన విధానాలను ఒంట పట్టించుకోవాలని సూచించారు. గతంలో చంద్రబాబును కేటీఆర్ విమర్శించారు. కెసిఆర్ కూడా విమర్శించారు. ఇప్పుడు వాస్తవం తెలుసుకొని చంద్రబాబు పరిపాలనను కొనియాడుతున్నారు. కేటీఆర్ విషయంలో సురేఖ కైతే ఏ విధంగా జ్ఞానోదయం కలిగిందో.. చంద్రబాబు విషయంలో కూడా కేటీఆర్ కు అదే విధంగా జ్ఞానోదయం కలిగిందని టిడిపి నేతలు అంటున్నారు.

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు అందరు టీంగా పని చేయాలి

పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనది.:

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

పిఓలు,ఏపిఓలు,ఓపిఓలలు అందరు చిత్తశుద్దితో బాధ్యతగా ఎన్నికలు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పేర్కొన్నారు. శనివారం ముప్పాళ్ల లో 2 వ సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థలు ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికల పి ఓ,ఏ పి ఓలు,ఓ పి ఓ ల కు 2 వ విడత శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి ఓ లు,ఏ పి ఓలు,ఓ పి ఓ లు అందరు చిత్తశుద్ధితో ఎన్నికలు విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. బారత రాజ్యాంగ లో ఎన్నికలు స్వచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని ఉందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడం అదృష్టం గా బావించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మనందరం బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో సిబ్బంది నియామకం, అక్కడ నిర్వర్తించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కల్పించారు.పోలింగ్ రోజు చాలా ముఖ్యమైందని పి ఓ ఏపీ ఓపిఓలు అందరూ సమానంగా విధులు నిర్వహించాలన్నారు పోలింగ్ కేంద్రంలో ఏమైనా గొడవలు జరిగితే కూల్ గా ఉండాలన్నారు మీకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే అధికారి ఎంపీడీవో తాసిల్దారు పోలీస్ సిబ్బంది అందరూ ఉంటారని మీకు ఏమైనా అవసరమైతే వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా తెలియజేయగలరు అని తెలిపారు.

కురవిలో స్కూల్ వ్యాన్ బోల్తా, 12 మంది విద్యార్థులకు గాయాలు..

కురవి : పాఠశాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంగా స్కూల్ వ్యాన్ ఎక్కిన చిన్నారులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థులతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 12 మంది చిన్నారులు గాయపడ్డారు. అయితే వ్యాన్ చెరువు శిఖంలోని బూరుగు చెట్టుకు తగిలి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టాటా ఏస్ వ్యాన్ శనివారం ఉదయం రేకుల తండాలో విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం కురవి, తిరుమలాపురం గ్రామాల్లో మరికొందరు చిన్నారులను ఎక్కించుకుని నల్లెల్లకు బయలుదేరింది. ఈ క్రమంలో తిరుమలాపురం శివారులోని పెద్ద చెరువు కల్వర్టు వద్దకు రాగానే వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు దిగి కల్వర్టు అంచు నుంచి కిందకు వెళ్లి చెరువు శిఖంలో బోల్తాపడింది. ఈ క్రమంలో అక్కడున్న బూరుగు చెట్టుకు వ్యాన్ తగిలి ఆగిపోయింది. వ్యాన్ చెట్టుకు తగిలి ఆగిపోవడంతో అందులోని చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చెట్టు అడ్డుగా లేకుంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో రేకుల తండాకు చెందిన రెండో తరగతి విద్యార్థిని దక్షిత, రామచంద్రాపురానికి చెందిన యూకేజీ విద్యార్థి వేదాంశ్, తిరుమలాపురానికి చెందిన వెల్లెను వేదాంశ్, కురవికి చెందిన కానుగంటి తన్మయి శ్రీతో పాటు మొత్తం 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కురవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్!: ప్రమాదం గురించి తెలియగానే పిల్లల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రైవర్ పందిరి రాజేష్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపించారు. వాహనం నడుపుతున్న సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుంటాడని డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు అతడిపై దాడికి పాల్పడటం తో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కాగా, వ్యాన్ డ్రైవ ర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులను పాఠశాలకు తీసుకెళ్లే వాహనాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించ కూడదని, సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు.

హైకోర్టు జడ్జి సిద్దిపేట జిల్లాలో పర్యటన

సిద్దిపేట : రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శరత్ శనివారం జిల్లాలో పర్యటించి జిల్లా కేంద్రంలోనీ సంతోషిమాత ఆలయం దగ్గరలో జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది మరియు కోర్టుపనుల మీద వచ్చే ప్రజల సౌకర్యార్థం మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించి వసతులను పరిశీలించారు. అనంతరం కోర్టు భవనంలోని మూడో ఫ్లోర్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జ్యుడీషియల్ అధికారులతో జ్యుడీషియరీ రివ్యూ లో పాల్గొన్నారు. శనివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శరత్ కు జిల్లా జడ్జి జి. సుదర్శన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ